# నేడు బజార్ హత్నూర్ కు బోథ్ ఎం ఎల్ ఏ రాక!

**బజార్ హత్నూర్, జనవరి 19(డిడి9వార్త న్యూస్):-** నేడు అనగా (మంగళవారం ) బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉదయం10 గంటలకు బజార్హత్నూర్ మండల కేంద్రంలోని సీసీరోడ్డు పనులు ప్రారంబించనున్నారని, బజార్హత్నూర్ సర్పంచ్ పర్చ సాయన్న తెలిపారు.రూపాయలు15 లక్షల నిధులతో పూలాజీ బాబాకాలనిలో బిట్లింగు రాజేందర్ ఇంటి నుంచి మొదలుకొని పూలజీ బాబాధ్యాన మందిరముముందర గల సిసి రోడ్డు వరకు నిర్మాణానికి భూమిపూజ చేస్తారన్నారు.తర్వాత జవహర్ నగర్ కాలనీలో హైమాస్ లైట్ లను ప్రారంభం చేయనున్నారని సర్పంచ్ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకాగలరని ఆయన కోరారు.

# రౌడీషీటర్ ఫిద్దు పై జిల్లా బహిష్కరణ వేటు



**నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** వరుస నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీషీటర్ మహమూద్ బేగ్ అలియాస్ ఫిద్దుపై పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. నగరంలోని ఐదో టౌన్ పరిధి నాగారంకు చెందిన ఫిద్దును జిల్లా నుంచి బహిష్కరిస్తూ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఐదో టౌన్ పోలీసులు సదరు రౌడీషీటర్కు బహిష్కరణ నోటీసులను అందజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫిద్దుపై జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో తీవ్రమైన కేసులు నమోదయ్యాయి. గతంలో ఎడపల్లి పీఎస్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసులో ఇతను ప్రధాన నిందితుడు. హత్యాయత్నం, ఆయుధాల చట్టం, చీటింగ్ వంటి సుమారు 9కి పైగా కేసులు ఇతనిపై ఉన్నాయి. 2019 నుంచి 2025 వరకు నిజామాబాద్ టౌన్, రూరల్, మోర్తాడ్, వర్ని, నవీపేట్ తో పాటు కామారెడ్డి జిల్లా పిట్లం పీఎస్ పరిధిలోనూ నేరాలకు పాల్పడినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. నిరంతరం సమాజ శాంతికి విఘాతం కలిగిస్తూ, దాడులకు పాల్పడుతున్న ఫిద్దు కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు, అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా బహిష్కరణ విధిస్తూ సీపీ నిర్ణయం తీసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : సీపీ సాయి చైతన్య

**- ప్రజావాణి 33 అర్జీల స్వీకరణ..**




**నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** ప్రజలు నిర్భయంగా, ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసు సేవలను వినియోగించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను సీపీకి వివరించారు. ఈ సందర్భంగా మొత్తం 33 ఫిర్యాదులను స్వీకరించిన ఆయన, సంబంధిత ఎస్.ఐ, సి.ఐలతో ఫోన్?లో మాట్లాడారు. ఫిర్యాదుల స్థితిగతులను అడిగి తెలుసుకుని, చట్టప్రకారం వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు పోలీసులు మరింత చేరువ కావడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలి: ఐక్య రైతు సంఘం




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** రాష్ట్రంలో నెలకొన్న రైతు సమస్యలపై ప్రభుత్వం మొండివైఖరి వీడాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎడపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాసంగి సీజన్ మొదలై నెల రోజులు గడిచినా రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో నిధులు రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మండిపడ్డారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుల్తాన్ సాయిలు, పట్నం నాగిరెడ్డి తదితరులు పాల్గొని రైతులకు అండగా పోరాడుతామని హెచ్చరించారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** సాలూర మండలంలోని హున్సా గ్రామంలో మహిళా సాధికారతే లక్ష్యంగా నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణ స్థలాన్ని సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్ సందర్శించారు. ఏఎంసీ చైర్మన్ శంకర్, స్థానిక సర్పంచ్ మార్కల్ శివకుమార్ గారితో కలిసి ఆయన స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామంలోని పొదుపు సంఘాల మహిళలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఆర్థిక కార్యకలాపాలు సాగించడానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. స్థల సేకరణ పూర్తయిన నేపథ్యంలో నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు సూచించారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టి. నాగేష్, వార్డు సభ్యులు మురిగె శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నికయినా ఆసిఫ్ ఖాన్







**ఆదిలాబాద్ జిల్లా జనవరి 19 (డిడి9 వార్త న్యూస్)** ఆదిలాబాద్ జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నికయినా ఇచ్చోడా మండలం బోరిగాం గ్రామ సర్పంచ్ అసిఫ్ ఖాన్, సోనాలా మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు వినోద్ లను ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయం లో శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి. ఈ సందర్భంగా డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గా నియమితులైన అసిఫ్ ఖాన్ ను అధ్యక్షుడి గా ఎన్నుకున్నందుకు జిల్లాలోని సర్పంచ్ లకు అభినందనలు తెలిపారు సర్పంచ్ లకు ఎటువంటి సమస్యలున్న వాళ్ళ సమస్యలు నాయకుల దృష్టికి తీసుకు రావడానికి పరిష్కరించడానికి ఎప్పుడు అందుబాటు లో ఉండాలని కుల మత బేధాలు లేకుండా అందరిని కలుపుకు పోవాలని సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు అసిఫ్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీ అల్లూరి సంజీవ రెడ్డి , కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు శ్రీ అంబకంటి అశోక్ , సోనాలా మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు ఉ పార్డి కె సర్పంచ్ శ్రీ వినోద్ గారు, చింతలబోరి సర్పంచ్ శ్రీరామ్ కోట కె సర్పంచ్ శ్రీమతి పూజా , వజ్జర్ సర్పంచ్ శ్రీ లక్ష్మణ్ , ఘనపూర్ సర్పంచ్ శ్రీమతి రమాదేవి , అడెగం సర్పంచ్ పోత రెడ్డి , గెర్జామ్ సర్పంచ్ శ్రీ విజయ్ ప్రకాష్ , కొకస్ మన్నూర్ సర్పంచ్ శ్రీమతి శామీమ్ భాను, జామిడి సర్పంచ్ గణపతి , ధర్మపురి సర్పంచ్ శ్రీమతి మోతి బాయి, దుబారపేట సర్పంచ్ శ్రీ కె ప్రవీణ్ గారు జైనథ్ సర్పంచ్ శ్రీ జగదీశ్ రెడ్డి , దేరా కృష్ణా రెడ్డి , లోక ప్రవీణ్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు

**అధిక మొత్తంలో ప్రయాణికులను ఎక్కించుకున్న 2 ఆటోలు.**
**రెండు ఆటోలు సీజ్.**
**ఇచ్చోడ ఎస్హెచ సిఐ బండరి రాజు**



**ఆదిలాబాద్ జిల్లా: జనవరి 19( డిడి9 వార్త న్యూస్)** ఇచ్చోడ మండలం పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తూ అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకొని వెళ్తున్న ఇద్దరు ఆటో డ్రైవర్లపై 281 దీచూ సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు.వివరాలు:1) షేక్ జావీద్ వా/శీ షేక్ జైనూల్, వయస్సు: 31 సంవత్సరాలు,వృత్తి: ఆటో డ్రైవర్, కులం: ముల్తాని,నివాసం: ఎల్లమ్మగూడ గ్రామం, ఇచ్చోడ మండలం.2) షేక్ జలాల్ (హంజా), వయస్సు: 44 సంవత్సరాలు,వృత్తి: ఆటో డ్రైవర్, కులం: ముల్తాని,నివాసం: కేశవపట్నం గ్రామం, ఇచ్చోడ మండలం.ఇచ్చోడ మండలంలోని అందరూ ఆటో మరియు ఇతర వాహన డ్రైవర్లకు తెలియజేయునది ఏమనగా ఇకపై ఎవరు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రవిుంచి అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపినా లేదా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణించినా వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయి.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే సంబంధిత వాహనాలను సీజ్ చేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైన ది.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రథమ లక్ష్యం.నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని పోలీసు అధికారులు తెలిపారు.

# తక్షణమేరబీ కాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్, జనవరి, 19,(డిడి9వార్త న్యూస్):-** బజార్ హత్నూర్ మండలప్రజావాణిలో భాగంగా రైతుల రబీ సీజన్ రైతు భరోసా విడుదల ఎప్పుడు చేస్తారని సోమవారం రోజు బజార్హత్నూర్ సర్పంచ్ పి.సాయన్న, ఉప సర్పంచ్ కే. శారదా రాజన్న, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు కల్సి బజార్ హత్నూర్ మండలతహసీల్దార్ శ్యామ్ సుందర్ కు ఒక వినతిపత్రం ఇచ్చారు.రబీపంటకాలం పూర్తికావస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.నిన్నటి ఆదివారం రోజు సాయంత్రం మేడారంలో తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో కనీసం రైతులకు సంబందించిన రైతు భరోసా,రైతులు పడుతున్న తిప్పలను ప్రస్తావన చేయక పోవడం విడ్డు రం అని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు తెలియ చెపుతున్నవని నాయకులు మాట్లాడుతూ అన్నారు.తక్షణమే రబికాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పర్చ సాయన్న,ఉప సర్పంచ్ కొంగర్ల శారద రాజన్న, మాజీ పాక్స్ డైరెక్టర్ చట్ల వినీల్,కప్స్



పాంద్రంగ్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహనా ర్యాలీ







**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్, జనవరి 19(డిడి9వార్త న్యూస్):-** రోడ్డు భద్రత మాసోత్సవాలు ఈ నెల మొదటి నుంచి జరుపుతున్నారు. అందులో భాగంగా సోమవారం రోజు బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాల బాల బాలికలతో అవగాహనా ర్యాలీని నిర్వహిం చారు.రోడ్డు భద్రతకు సంబందించిన నినాదంల ను పిల్లలుచెపుతూ,మాసోత్సవాలా బ్యానర్ను ప్రదర్శన చేస్తూ బజార్ హత్నూర్ పుర వీదుల గుండా శోభాయాత్రగాతిరిగారు.ఈ కార్యక్రమం లోబజార్ హత్నూర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు జె.భూమన్న, ఉపాధ్యాయ బృందం, బజార్ హత్నూర్ ఎస్ ఐసంజయ్ కుమార్, పోలీస్లు, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ సీట్లలో బీసీలకే పెద్దపీట వేయాలి

**- మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం టికెట్లు కేటాయించాలి**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**



**నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రాజకీయంగా తగిన వాటా దక్కాలని, జనరల్ స్థానాల్లో 50 శాతానికి మించి బీసీ అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనరల్ స్థానాలు అంటే కొన్ని అగ్రవర్ణ కులాల గుత్తాధిపత్యం అనే భావనను చెరిపివేసేందుకు బీసీలు సమాయత్తమయ్యారని సుధాకర్ పేర్కొన్నారు. ఐకమత్యంతో సామాజిక సత్తా చాటడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని, దీనిని రాజకీయ పార్టీలు గుర్తించాలని హెచ్చరించారు. ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 51 శాతం మంది బీసీలు జనరల్ స్థానాల్లో గెలుపొందడమే దీనికి నిదర్శనమన్నారు. జనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశం ఇచ్చే పార్టీలకు, బీసీ సంక్షేమ సంఘం బలపరిచిన అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే రాజకీయ పక్షాలకు తమ సంఘం సంపూర్ణ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీసీ బిడ్డలకు అవకాశం ఇస్తే తామేంటో నిరూపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు బుస్సా ఆంజనేయులు, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కొయ్యాడా శంకర్, బగ్గలి అజయ్, శ్రీలత, చంద్రకాంత్, సాయి బసవ, కోడూరు స్వామి, బాలన్న, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రసాదం ఇక ఆర్టీసీ కార్గో ద్వారా భక్తుల చెంతకు



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం టీజీఆర్టీసీ కార్గో విభాగం వినూత్న సేవలను అందుబాటులోకి తెచ్చింది. కేవలం రూ. 299 లకే అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటి వద్దకే చేరవేసే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బోధన్ డిపో మేనేజర్ బి. విశ్వనాథ్ తెలిపారు. సోమవారం బోధన్ డిపో కార్యాలయంలో ఈ సేవలకు సంబంధించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. వయోభారం, ఆరోగ్య సమస్యలు లేదా ఇతర కారణాల వల్ల మేడారం వెళ్లలేకపోయే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భక్తులు ఉు.ఉు.శ్రీశీస్త్రఐం-ఇ్వం.ఎశీ.ఱఅ అనే వెబ్?సైట్ ద్వారా గానీ, నేరుగా ఆర్టీసీ కార్గో కౌంటర్ల వద్ద గానీ తమ వివరాలను నమోదు చేసుకుని ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చని సూచించారు. ప్రసాదం ప్యాకేజీలో అమ్మవార్ల ప్రసాదమైన బంగారం (బెల్లం) తో పాటు, పసుపు, కుంకుమ మరియు సమ్మక్క-సారలమ్మల చిత్రపటం ఉంటాయని ఆయన వివరించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఎంతో భక్తితో ఈ ప్రసాదాన్ని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది గిరి, రాములు, సందీప్, నవీన్ కుమార్, బోధన్ డిపో కార్గో డీఎంఈ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** విద్యారంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు, శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పీడీఎస్?యూ 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభల పోస్టర్లను సోమవారం బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్?యూ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్క గణేష్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీ గడ్డపై విద్యార్థి ఉద్యమ ఆశాదీపం జార్జిరెడ్డి స్థాపించిన పీడీఎస్?యూ, నేటికీ అదే విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థి హక్కుల కోసం ప్రాణాలర్పించిన బోధన్ ముద్దుబిడ్డ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, చేరాలు, కోల శంకరన్న, రంగవల్లి వంటి వీరుల ఆశయాలను ఈ మహాసభలు పునరుద్ఘాటిస్తాయని పేర్కొన్నారు. 23న ఖమ్మం నగరంలో భారీ విద్యార్థి ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ, 24, 25న ప్రతినిధుల సభలు, వివిధ సామాజిక అంశాలపై రాజకీయ తరగతులు ఉంటాయని వెల్లడించారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా, విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తున్న పాలకుల తీరును నిలదీయడానికి విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున ఈ మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, కోశాధికారి అయాన్, నాయకులు సృజన, అంజలి, శ్రావణి, రాజేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

**- రూ. 1.99 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ**

**- ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి**









**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్ కాన్ఫరెన్స్ హాల్?లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 1 కోటీ 99 లక్షల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత ఆశయంతో ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం మొదటిసారిగా వడ్డీ లేని రుణాలను కేటాయించినట్లు వెల్లడించారు. మహిళలకు కేవలం రుణాలు మాత్రమే కాకుండా.. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్ వంటి వాటిని మంజూరు చేస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతోనే మంజూరు చేయడమే కాకుండా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన రుణాలను కూడా అందజేస్తున్నట్లు వివరించారు.ఆర్థిక క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు: కలెక్టర్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల గౌరవాన్ని పెంపొందించేలా అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను ఇతర అవసరాలకు మళ్లించకుండా, లాభదాయకమైన వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టి ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా చిన్న ప్రారంభంతోనే గొప్ప విజయాలు సాధించాయని, అదే స్ఫూర్తితో మహిళలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, తీసుకున్న రుణాలను అంతే ఉత్సాహంతో తిరిగి చెల్లించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీఆర్డీఏ సాయాగౌడ్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

**- కల్దుర్కిలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** దళిత, బహుజన వర్గాల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో నిజామాబాద్?కు చెందిన సన్ రైస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. శిబిరంలో సుమారు 220 మంది బాధితులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించడంతో పాటు జ్వరం, దగ్గు, గ్యాస్ట్రిక్ ఇతర సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉచిత పరీక్షలు నిర్వహించిన సన్ రైస్ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య సిబ్బందికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బహుజనుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, నాయకులు ఎన్నోళ్ల శ్యామ్, లంకేశ్, హాస్పిటల్ ఇంచార్జ్ శ్రీనివాస్, జతిన్ బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌గల్ కోర్టు భవన పనులను వేగవంతం చేయాలి



**నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** భీమ్‌గల్ పట్టణానికి ప్రభుత్వం కోర్టు మంజూరు చేసిన నేపథ్యంలో దానికి కేటాయించిన భవన మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మి సూచించారు. సోమవారం నిజామాబాద్‌లో భీమ్‌గల్ మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మాజీ సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, న్యాయవాది సూర సురేష్?లు జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. కోర్టు ఏర్పాటుకు గుర్తించిన భవన మరమ్మతులు త్వరగా పూర్తయితే, వెంటనే కోర్టును భీమ్?గల్?లో అందుబాటులోకి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. భవన పనులు పూర్తయిన వెంటనే ప్రారంభోత్సవానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. భీమ్?గల్?లో కోర్టు ఏర్పాటుకు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్న సంగతి తెలిసిందే. భవన మరమ్మతుల కోసం వారు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించగా, ప్రస్తుతం ఆ పనులు వేగంగా సాగుతున్నాయి. మంజూరైన నిధులతో పనులను నాణ్యతతో పూర్తి చేయిస్తున్నామని, త్వరలోనే భవనాన్ని సిద్ధం చేసి కోర్టు ప్రారంభానికి సహకరిస్తామని నాయకులు జడ్జికి వివరించారు. ఈ కోర్టు అందుబాటులోకి వస్తే భీమ్‌గల్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముస్క గంగారెడ్డికి స్వగ్రామంలో ఘన సన్మానం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** బోధన్ కోర్ట్ లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ముస్క గంగారెడ్డిని సోమవారం ఆయన స్వగ్రామమైన ఏరాజ్ పల్లిలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన గ్రామానికి చేరుకోవడంతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ముస్క గంగారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమ గ్రామ బిడ్డ ఉన్నత పదవిని అధిష్టించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ గంగారెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్. వసంత్ రెడ్డి, సిహెచ్. సాయిరెడ్డి, సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి, కుప్పిరాల రామచందర్, గైని నవీన్, ఉమార్ పాషా, కమ్మరి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## : అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశం

ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, వాటిని సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్?లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన అర్జీలను ఏమాత్రం జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఈ విడత ప్రజావాణిలో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీడీ పవన్ కుమార్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. భూ వివాదాలు, సంక్షేమ పథకాలు, పౌర సదుపాయాలకు సంబంధించిన వినతులే ఇందులో ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# గణతంత్ర వేడుకలను జయప్రదం చేయాలి



రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా శాఖల వారీగా సమగ్ర ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విధుల్లో అంకితభావంతో పనిచేసిన సిబ్బందికి అందజేసే ప్రశంసా పత్రాల కోసం ఈ నెల 21వ తేదీలోపు పేర్లను సిఫార్సు చేయాలని స్పష్టం చేశారు. వేడుకల రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్?కో అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క దిమ్మె కూలినా.. మహిమ గల మహబూబాబాద్ రాళ్లతో బుద్ధి చెప్తారు



**హనుమకొండ జిల్లా :** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యుడు, పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు నరెడ్ల శ్రీధర్, పులి రజినీకాంత్, కొడకండ్ల సదాంత్, రమేష్?తో కలిసి హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్?కు సోమవారం సాయంత్రం వెళ్లి కమిషనర్ సన్ ప్రీత్ సింగ్?ను కలిశారు. ఈ సందర్భంగా సీపీఐ వంద సంవత్సరాల బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆరచవతీతీచస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూౌ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రోజున ఖమ్మంలో జరిగిన సీపీఐ బహిరంగ సభలో బీఆరచవతీతీచస్ పార్టీ దిమ్మెలు కూల్చాలని అనడాన్ని యావత్ తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆరచవతీతీచస్ పార్టీ 14 సంవత్సరాలు అలుపెరుగని ఉద్యమం, పోరాటం చేసిందని గుర్తు చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన పార్టీ బీఆరచవతీతీచస్ పార్టీ అని గుర్తు చేశారు. తెలంగాణను అభివృద్ధి చేసిన బీఆరచవతీతీచస్ పార్టీ మీద రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నాడని విమర్శించారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణ ప్రజలను ఏకం చేసిన ఘనత కేసీఆర్, బీఆరచవతీతీచస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. ఆకాంక్షల పాలన బీఆరచవతీతీచస్?దని, రాక్షస పాలన కాంగ్రెస్?ది అని విమర్శించారు తెలంగాణలో ఏ ఒక్క దిమ్మె కూలినా మహిమ గల మహబూబాబాద్ రాళ్లతో కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలను డైవర్ట్ చేయడం మాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేశావా.. ?మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన, ప్రతీకార పాలన సాగుతోందని అన్నారు రేవంత్ రెడ్డి ఖమ్మం బహిరంగ సభలో పాల్గొని మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ పార్టీ గద్దెలు కూలుతాయంటే కాంగ్రెస్ పార్టీ మనుగడే ఉండదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ పనితనం ఏందో తెలుస్తదని అన్నారు. సమ్మక్క సారక్కల మీద ప్రమాణం చేసే ఇచ్చిన హామీలను అమలు చేశావా.. అని ప్రశ్నించారు. రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించామని అన్నారు.

తెలంగాణ ఉద్యమ పార్టీ గద్దెలు కూలగొట్టామని.. కాంగ్రెస్ నాయకులకు చెప్పి రెచ్చగొడుతున్నావా అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలలో ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేదని విమర్శించారు. 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

- అజాగ్రత్తే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం
- పట్టణ సీఐ వెంకట నారాయణ హెచ్చరిక
- విద్యార్థులు, డ్రైవర్లకు అరైవ్-అలైవ్‌పై అవగాహన




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో వాహనాలు నడిపి తమ ప్రాణాలను కాపాడుకోవాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నేటి యువత వేగాన్ని సరదాగా భావించి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, హెల్మెట్ ధరించకపోవడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే కాకుండా, తమ ఇంట్లో వారిని కూడా చైతన్యపరచాలని కోరారు. మద్యం మత్తులో ప్రాణాలతో చెలగాటం వద్దు అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద ఆటో, కార్ డ్రైవర్లకు నిర్వహించిన యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమే కాకుండా, తోటి ప్రయాణికుల ప్రాణాలను కూడా రిస్కులో పడేయడమేనని హెచ్చరించారు. డ్రైవర్లు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, మద్యం మత్తులో వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. లైసెన్స్ లేని వారికి, మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు భాస్కరాచారి, మహేష్, ఏఎంవీఐ శ్రీనివాస్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కాంగ్రెస్ మోసపూరిత హామీలపై ప్రజల్లోకి వెళ్లండి

- మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యం
- 420 హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు : మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి
- బోధన్?లో బీఆరస్ శ్రేణుల భారీ సన్నాహక సమావేశం




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసాధ్యమైన హామీలను, ప్రస్తుత వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బోధన్ పట్టణంలోని అప్నా గార్డెన్స్?లో మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్య నేతలందరూ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ 420కి పైగా ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను నమ్మించింది. తీరా అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదు. ఇప్పుడు ప్రజలే ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన వాగ్దానాల వీడియోలను సెల్?ఫోన్లలో ప్రజలకు చూపించాలని, అవి అమలయ్యాయో లేదో అడిగి ఓట్లు అడగాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధిని కాంగ్రెస్ గాలికొదిలేసిందని, మంత్రుల మధ్య కనీస సమన్వయం లేదని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. పవిత్రమైన మేడారం జాతర సాక్షిగా మంత్రులు కొట్టుకోవడం ఆ పార్టీలోని అంతర్గత విభేదాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని, మళ్ళీ ఆయన ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ మాట్లాడుతూ.. బోధన్ పట్టణ అభివృద్ధి బీఆరచవతీతీచస్ హయాంలోనే సాధ్యమైందని, రానున్న ఎన్నికల్లో మెజారిటీ కౌన్సిలర్లను గెలిపించుకుని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆరచవతీతీచస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఆయేషా ఫాతిమా, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు భారీగా తరలిరావడంతో అప్నా గార్డెన్ పరిసరాలు గులాబీమయమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా కార్యకర్తలు చేసిన నినాదాలతో సభా ప్రాంగణం మారుమోగింది.









# మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కసరత్తు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్
- నివేదిక ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 19(డీడీ9 వార్త) :** బోధన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతన భవన నిర్మాణ ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. పట్టణ ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసే క్రమంలో భాగంగా మున్సిపల్ ప్రాంగణంలో కొత్త భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ అధికారులతో కలిసి కార్యాలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిపాదిత నూతన భవన నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను తక్షణమే సమర్పించాలని మున్సిపల్ కమిషనర్?ను ఆదేశించారు. నిధుల అంచనాలు, భవన నమూనాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



